

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 07 జూలై 2025

పేజీలు 12





ఇనామ్ భూముల్లో వెంచర్లు

# ప్రభుత్వ స్థలాల్లో రియల్ దందా..!

"ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులు బరితెగించి కోట్లు విలువైన ప్రభుత్వ భూముల్లో ప్లాట్లు వేసి అక్రమంగా విక్రయాలు జరుపుతున్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కావడానికి కొందరు ఆధికారులు కీలక పాత్ర పోసిస్తున్నారు. రెవిన్యూ రికార్డులలో ప్రభుత్వ భూములు, మిగులు భూములు కనిపిస్తే చాలు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. వాటికి నకిలీ పట్టాలతో కొత్త రికార్డులకు ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం."

గుత్తి, మేజర్ న్యూస్

### అక్రమార్కుల బరితెగింపు

- రెవిన్యూ అధికారుల పర్యవేక్షణ లోపం
- ప్రభుత్వ స్థలాలకు అడ్డదారిలో రిజిస్ట్రేషన్ లు
- ధనదాహంతో సబ్ రిజిస్టర్ అధికారులు
- కోట్లు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ

### వంక పోరంబోకు స్థలాలు కబ్జా
### నకిలీ పట్టాలతో కొత్త రికార్డులకు శ్రీకారం

### ఆక్రమణలు ఇలా..

మునిసిపాలిటీ తో పాటు గ్రామీణా ప్రాంతాల్లో కొందరు చోట నాయకులు స్థిరాస్థి వ్యాపారస్తులు అసైన్డ్ భూములతో పాటు ప్రభుత్వ వంక ఫోరంబోకు స్థలాలను అక్రమించి భూముల్లో దందా సాగిస్తున్నారు. కోట్లు విలువైన సర్కారు స్థలాలు చేతులు మారుతున్నాయి. అధికారులు, స్థిరాస్తి వ్యాపారస్తులు కుమ్మక్కై భూ అక్రమణలకు సహకరిస్తున్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. తాడిపత్రి, రోడ్డు, లచ్చానిపల్లి రోడ్డు కోత్తురూ చేట్నేపల్లి రెవిన్యూ ప్రవేటు లేఆవుట్లతో పాటు ప్రభుత్వ భూములు అక్రమణలకు గురవుతున్నట్లు సమాచారం.

మిగతా 2లో

గంజాయి మత్తులో

# అనంత నగరం

గంజాయి అమ్ముతున్న మహిళను ట్రేస్ చేసి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



08


నల్లచెరువు మండల ప్రజలకు, అధికారులకు, నాయకులు, కార్యకర్తలకు సూర్య పాఠకులకు

సూర్య
www.suryaa.com

19వ వార్షికోత్సవము శుభాకాంక్షలు

ఇట్లు
సూర్య దిన పత్రిక అభిమానులు నల్లచెరువు మండలం


# ఫలించిన పయ్యావుల కృషి ...



- నేటితో ఉరవకొండ వాసుల కన్నీటి కష్టాలకు తెర .
- తాగునీటి ఇబ్బందులు తీర్చడానికి అంచెంచెలుగా ముందుకు .
- రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ కృషిలో పలు అంశాలు .
- నింబగల్లు వద్ద 3 వ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం .
- ప్రత్యేక పైపులైను ను 2025 జూలై 7 వ తేదీన ( నేడు ) ప్రజలకు అంకితం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్.

ఉరవకొండ, మేజర్ న్యూస్: ఉరవకొండ పట్టణ ప్రజలకు భవిష్యత్తులో మూడు దశాబ్దాల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషి ఫలించింది.

04

# మీ ఇళ్లు కూలగొట్టకుండా చూసే బాధ్యత నాది

చంద్రబాబు కాలనీ వాసులకు ఎమ్మెల్యే కాలవ భరోసా

ఏడాది కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

05





నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ.. ప్రజల మన్ననలను, ఆదరాభిమానాలను చూరగొన్న నేటి దినపత్రిక సూర్య కు పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కల్లుమర్రి నాగరాజు
మండల కన్వీనర్


# విద్య "ధనం" జగత్!!

- ఆగని ప్రైవేట్ పాఠశాలల దోపిడీ
- అంటి ముట్టనట్లుగా ఎంఈఓ వ్యవహారంపై విమర్శలు
- విద్యాశాఖ కనీస నిబంధనలు గాలికి
- విద్యార్థుల తల్లిదండ్రులపై ఆగని ఫీ"జులుం వేధింపులు
- చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

04


సూర్య దిన పత్రికకు
www.suryaa.com

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర సత్యాలతో అభ్యుదయ భావాలతో, దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి, " నేటి దిన పత్రిక సూర్య " 19వ వార్షికోత్సవము సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి , రిపోర్టర్లుకు శుభాభినందనలు మరియు బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మండల ప్రజలకు నా హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు

సూర్య అభిమాని, తనకల్లు మండలం.



## గోనాల పీర్లకు వెండి గుర్రం సమర్పిస్తున్న వేలూరి మరియప్ప ఫ్యామిలీ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలో వెలసిన గోనాల పీర్ల దేవులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు మరియప్ప కుటుంబ సభ్యులు వెండి గుర్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనేకల్ మండల వ్యాప్తంగా ఆదివారం పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ రోజు రోజున గ్రామంలోని అనేక చోట్ల పీర్ల స్వామివార్లకు భక్తులు మొక్కుబడులు చెల్లిస్తూ వెండి తొడుగులు, పానకాలు, చక్కెర తుకాలు వివిధ రకాలుగా భక్తులు ముక్కులు నిర్వహించారు. గోణాల స్వామి వారికి ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేలురి మరియప్ప కుటుంబ సభ్యుల సమేతంగా వచ్చి స్వామివారికి వెండితో తయారు చేయించిన వెండి గుర్రం పీర్లకు మొక్కుబడిగా అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్నిగుండంలో భక్తులు తమ మొక్కలు మొక్కుబడిగా ఉప్పును ఎండిన మొద్దులను అగ్నిగుండంలో వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పేర్లు ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా మొదలుకొని భక్తుల నడుమ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తరు. సోమవారం పదవ రోజున మధ్యాహ్నం నాలుగు గంటలకు పీర్లు ఊరేగింపుగా మొదలుకొని అనంతరం అన్ని పీర్లు కలిసి జలదికి వెళతారు. బుధవారం రోజున రోజున ముగుస్తాయని ఆలయ పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనేకల్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక సిబ్బందిని నియమించారు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తును ఎస్ఐ నాగ మధు నిర్వహించారు.

### నకిలీ విద్యార్థి సంఘాలపై

## చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌ను కోరిన అపుస్మా నాయకులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో ఆదివారం మెగా పీటీఎం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం అపుస్మా రాష్ట్ర కో- ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి నకిలీ విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు రాక అప్పులు చేసి, భూములు అమ్మి ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నార న్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కొందరికి ఉపాధి కూడా కల్పిస్తున్నామ న్నారు. అన్ని ప్రభుత్వ అనుమతులతోనే ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా తక్కువ ఫీజుల తోనే పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో కొందరు విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు సరిగ్గా కట్టకపోయినా కూడా వారిని ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వహిస్తున్నామన్నారు. కానీ కొందరు ఏలాంటి ప్రభుత్వ నిబంధనలు, గుర్తింపు లేకుండా విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు వచ్చి అక్కడ సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. అంతేకాకుండా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే అధికారులకు ఫిర్యాదు చేస్తామని కూడా బెదిరిస్తున్నారన్నారు. కావున ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.... అలాంటి విద్యార్థి సంఘాల నాయకులు ఎవరైనా ప్రైవేటు పాఠశాలలకు వచ్చి ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు చేసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# తొలి అడుగులో.. అడుగడుగునా నీరాజనమే





### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గడపగడపకి మంగళ హారతులు పూలమాలలతో ఘన స్వాగతం**

**ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కుటుంబం**

**కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన**

**ఐదవ రోజు ఘనంగా నక్కన దొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

**గ్రామంలోని పీర్ల మకానం నూతన నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.ఐదు లక్షలు విరాళం**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడా ది ముగిసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోనే ఎమ్మెల్యేలకు గడపగడపకు తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవా లని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు తెలపాలని ఆదేశించారు. దాంతో అందరూ గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తున్నారు. అదేవిధంగానే గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా నియోజకవర్గంలోని గడపగడపకు తిరిగి సమస్యలు తెలుసుకుంటున్నా డు. **మీకు అండగా మేమున్నామంటూ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఈ నెల రెండవ తేదీ నుంచి ఘనంగా ప్రారంభమైంది. అప్పటి నుంచి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గంలోనే వార్డుల్లోనూ, గ్రామంలోనూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు తెలుసుకుంటున్నాడు. అదేవిధంగానే ఆదివారం గుంతకల్లు మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు మంగళ హారతులతో, పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటిం టికి తిరిగి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నాడు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, మెగా డీఎస్సీ గురించి తెలియజేశాడు. అంతేకాకుండా త్వరలో రాబోతున్న రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం, మహిళల కోసం ఉచిత బస్సు ల గురించి వివరించాడు.

దాంతోపాటుగా కూటమి ప్రభుత్వానికి సంబంధించిన కరపత్రాలను అందజేశాడు. అదే గ్రామంలోనే పీర్ల మకానం నూతన నిర్మాణానికి గాను ఐదు లక్షల విరాళం అందజేసి తన భక్తిని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు నారాయణస్వామి, కుమారుడు ఈశ్వర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ స్థలాల్లో రియల్ దందా

▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రభుత్వ అక్రమ రిజిస్ట్రేషన్లు :** అసైన్డ్ భూములను తక్కవ ధరల కొనుగోలు చేసి ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారు. వాటిని అడ్డాదారిలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. సబ్ రిజిస్టర్ శాఖ ఆధికారులు ధనదహంతో ప్రవేటు భూముల, ప్రభుత్వ భూములు పరిశీలించకుండా రిజిస్టర్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. లచ్చానిపల్లి రోడ్డు లోని గుత్తి రెవెన్యూ 642సర్వే నెంబరులో ప్రక్కన కోజ్జేపల్లి రెవెన్యూ 87సర్వేనెంబర్ లోని.2 ఎకరాల వంక ఫోరంబోకు భూమి లో ప్లాట్లు వేసి క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. 644 సర్వేనెంబర్ లోని 4ఎకరాల వంక స్థలాన్ని అక్రమించి అమ్మేస్తున్నారు. అదేవిధంగా చేట్నేపల్లి రెవిన్యూ లోని 187 సర్వే నెంబర్ లో 4ఎకరాల ఇనామ్ భూమిలో అనధికారికంగా వేసిన వెంచర్లు లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నాట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

**నకిలీ పట్టాలతో కొత్త రికార్డులకు శ్రీకారం :** గుత్తి రెవెన్యూ లచ్చానిపల్లి రోడ్డు నందు 644-2, 644-3 కోజ్జేపల్లి రెవిన్యూ లోని 87సర్వే నెంబర్ కొత్తపేట, రెవెన్యూ లోని 431 సర్వే నెంబర్ లో కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలను అక్రమార్కులు అక్రమించి వాటిలో నకిలీ పట్టాలను సృష్టించి వాటిని కొత్తగా రికార్డులు నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే సంబందిత ప్రభుత్వ భూముల్లో లేఆవుట్లు వేసి జోరుగా విక్రయాలు జరపుతున్న ఆధికారులు పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ భూముల్లో క్రయ విక్రయాలు చేస్తే చర్యలు - తహశీల్దార్ :** ప్రభుత్వ భూములు అసైన్డ్ భూముల్లో క్రయ విక్రయాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తహశీల్దార్ పుణ్యవతి తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షిస్తామని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గురుభక్తిని, గురు శిష్యుల బంధాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయులు ఏకలవ్యుడు అని ఏకలవ్య ఎరుకల సంఘం ప్రతినిధులు కే శేఖర్, సాకే పురుషోత్తం, సాకే వసంత్, వై వీరేంద్ర, బి ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏకలవ్య ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం నుంచి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఆనాటి నుంచి ఈనాటి వరకు వెనుకబాటుతనానికి ఎరుకలు నోచుకున్నారని, ప్రతి రాజకీయ పార్టీ తమ సామాజిక వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణలోకి తీసుకోవడం బాధాకరమని వాపోయారు. ఏకలవ్యుని జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ఏకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎరుకలు సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. విద్య, ఆర్థిక, సామాజికపరంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల సంఘం సభ్యులు వై వీరేష్, సోమశేఖర్, గంగన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం నిర్వహణ

**1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పిటీఎం నిర్వహ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా జూలై 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా PTM 2.0) కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జూలై 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని చేయబోతున్నామన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంస్థల్లో, మోడల్ స్కూల్ లలో, కెజిబివి, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ సంస్థల్లో పిటీఎం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాంతోపాటు తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు అర్థవంతంగా, సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లాలో 2.32 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడిలో చదువుతున్నారని, వారితో పాటు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రభుత్వ బడికి పిల్లలను పంపించేటప్పుడు మొత్తం ప్రభుత్వం, టీచర్ చూసుకోవాలని కాదని, అందరి భాగస్వామ్యం పిల్లల భవిష్యత్తులో ఉండేది ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ పాల్గొంటారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం 1 గంట సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ - మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమం కింద మొక్కను నాటడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పిల్లలకు ఒక గ్రీన్ పాస్పోర్ట్ ఇస్తారన్నారు. ఒక్కొక్కరు ఒకటి నుంచి మూడు మొక్కలు దత్తత తీసుకోవాలని, ఈ కార్యక్రమంలో తల్లి పాదాలకు వందనం చేసి మొక్కను నాటుతారని, అది మాను అయ్యేవరకు కాపాడాలన్నారు. ఇందుకు సంబంధించి లీప్ యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని, ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో నమోదు అయ్యేలా చేపడుతున్నామన్నారు. ప్రతి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నామని, ఇందుకోసం 30 సెకండ్ల వీడియోక్లిప్, ముఖ్యఫోటోలు అప్లోడ్ చేసేలా డాక్యుమెంట్ చేసి, రాష్ట్రవ్యాప్తంగా 2.3 కోట్ల మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా విద్యాశాఖ ప్రణాళిక రచించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని 1,739 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 676 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం కలిపి 2,415 పాఠశాలల్లో మరియు 28 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో, 68 ప్రైవేట్ కళాశాలలో కలిపి 96 కళాశాలల్లో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 2,511 పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహిస్తుండగా, మొత్తం 4,37,777 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓలు, ఉపాధ్యాయులు విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను చాలా వినూత్నంగా చేపడుతున్నామని ఆయన తెలిపారు. పిల్లల చదువులో తల్లి యొక్క పాత్ర పై పోటీలు నిర్వహిస్తామని, వారికి బహుమతులు అందిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ జిల్లాకు 36,62,563 వస్తువులు రావడం జరిగిందని, మరో 4,240 వస్తువులు 48 గంటలలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే పిల్లలు ప్రభుత్వం అందించిన కిట్లను, యూనిఫామ్, షూస్ ధరించి పాల్గొంటారని, తల్లులకు వందనం చేస్తారని, ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యశాఖ ద్వారా విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుందని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ వారు సే నో టు డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పై పాటించాల్సిన మెళకువలు గురించి అవగాహన కల్పిస్తారన్నారు. మీడియా మిత్రులు కూడా దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఈ కార్యక్రమం జరిగే ప్రాంతంలో ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ పాల్గొన్నారు.

## పీర్లకు వెండి గుర్రం, శంఖు-చక్రాలను అందించిన సాఫ్ట్వేర్ ఉద్యోగి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పవిత్ర మొహరం పండుగను పురస్కరించుకుని అమిద్యాల గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి రుషేంద్ర, ప్రశాంతి దంపతులు ఆదివారం వెండితో తయారు చేయించిన 2కేజీల గుర్రం, శంకు-చక్రాలను పెద్ద వన్నూరు స్వామి, చిన్న వన్నూరు స్వామి పీర్లకు అందించారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద నుండి మేళతాళాల మధ్య ఊరేగింపుగా గుర్రం, శంకు-చక్రాలను పీర్ల చావడి వరకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం వాటిని పీర్లకు అలంకరించారు. మొక్కును చెల్లించుకోవడంలో భాగంగా వీటిని ప్రత్యేకంగా తయారు చేయించినట్లు వారు తెలిపారు.

## ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని బిటి పక్కీరప్ప భవనం నందు కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియూసీ మండల అధ్యక్షులు టి సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్ పాల్గొని ప్రసంగించారు. అలాగే ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామదాసు, జిలాన్, ఎఐటియూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, ఐ ఎన్ టీ సి నాయకులు రామాంజినేయులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యూనియన్ డివిజనల్ నాయకులు మహబూబ్ బాషా, సెక్రెటరీ అక్బర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండయ్య, ఆర్ఎంఎస్ పోస్టల్ యూనియన్ నాయకులు పురుషోత్తం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీ జరగబోయే సార్వత్రిక సమ్మెలో దాదాపు 50 కోట్ల మంది కార్మికులు పాల్గొనబోతున్నారు. ప్రధానంగా 44 చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మికులపై ఉక్కు పాదం మోపబోతోంది. కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు దాసోహమై ఈ రోజు వారు చెప్పిన విధంగా పాలన కొనసాగుతోంది అందుకే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రభుత్వ రంగ సంస్థలు బీఎస్ఎన్ఎల్ పోస్టల్ డిపార్ట్మెంట్ బ్యాంకింగ్ ఎయిర్వేస్ మరియు ఎల్ఐసి తదితర ప్రభుత్వ సంస్థలన్నిటిని కార్పొరేట్ శక్తులు చేతిలో ఇవ్వాలనే ప్రయత్నం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ సమ్మె చేయబోతున్నాం. ఈ సమ్మెకు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మద్దతు తెలుపుబోతున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియూసీ మండల ట్రెజరర్ చిదంబరం, శ్రీనివాసులు, సోమన్న, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని పలు పీర్ల చావిడి లలో ఆదివారం పెద్ద సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పానకాల బోనాల తో పీర్ల చావిళ్ళకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది చక్కెర, బెల్లం చదివింపులు తోపాటు నగదు , వెండి ఆభరణాలు పీర్లకు సమర్పించారు. సోమవారం జలధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయా పీర్ల చావిళ్ళ పెద్దలు తెలిపారు. కాగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన జలధి కార్యక్రమంతో మొహర్రం వేడుకలు ముగి యగా, ఆదివారం తొలి ఏకాదశి రావడంతో మరికొన్ని గ్రామాల్లో మొహర్రం వేడుకలను సోమవారం పెద్ద సరిగెత్తు , మంగళవారం జలధి కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ మొహర్రం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా పట్టణంలో చమ్మా వారి పీర్ల చావిడి లో పీర్ల ను కొలువు దీర్చడంలో అన్నదమ్ముల మధ్య వాగ్వాదం జరిగి ,కొట్లాట జరిగింది. అయితే పోలీసులు ఇరు వర్గాలను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

## బెలుగుప్ప శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర దేవాలయం లోతొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం శుక్లపక్ష ఏకాదశి నాడు తొలి ఏకాదశి పండుగ జరుపుకుంటారని, విష్ణుమూర్తికి అంకితం చేసినఈ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది. తొలి ఏకాదశి నుంచి మొదలుకొని కార్తీక శుద్ధ ఏకాదశి వరకు లక్ష్మీ వల్లభుడు నాలుగు నెలలపాటు క్షీరసాగరంలో శేషతల్పంపై యోగ నిద్రలోకి జారుకుంటాడని దీనితో చాతుర్మాసం ప్రారంభమవుతుందని, సూర్య భగవానుడు ఉత్తరాయణం నుంచి దక్షిణాయనంలోకి ప్రవేశిస్తాడు. ఈ పండుగ విశిష్టతను పురోహితులు భక్తులకు తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగం కల్పించారు తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## పురంలో ఘనంగా మొహరం వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పీర్ల చావిడిలో కొలువుతీరిన పీర్లను ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. పుర ప్రముఖులు, ప్రజలు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పీర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పీర్లను ఊరేగింపుతో ఆదివారం ఎంజీఎం మైదానం వద్దకు చేరాయి. జలధి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పుర ప్రజలు పీర్ల దేవుళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి చక్కెర, రొట్టెలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# విద్య 'ధనం' జగత్!

చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

## ఆగని ప్రైవేట్ పాఠశాలల దోపిడీ

**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:**

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలంలో 2009 విద్య హక్కు చట్టానికి నిలువునా తూట్లు పొడుస్తున్నారు ప్రైవేట్ విద్యాసంస్థలు. మండల పరిధిలో ఏ ప్రైవేట్ విద్యా సంస్థను క్షేత్రస్థాయి లో పరిశీలించిన ఏ ఒక్కరూ నిబంధనలు పాటించకపో వడం గమనార్హం. జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు దృష్టి పెట్టకపోవడం, మండలాధికారి ఏళ్ల తరబడి అక్కడే ఉన్నా చూసి చూడనట్లు వ్యవహరించడం ప్రైవేట్ విద్యా యాజమాన్యానికి మరింత కలిసి వస్తుంది. ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లోనూ 25% సీట్లు బడుగు బలహీన వర్గాలకు కేటాయించాల్సి ఉంది, అయితే చూ ద్దామన్న ఏ ఒక్క పాఠశాల కూడా కనీసం ఒక్క విద్యార్థికీ కూడా రిజర్వేషన్ ప్రకారం ఉచిత చదువు అందించిన దాఖలాలు కనిపించడం లేదు.

- అంటీ ముట్టనట్లుగా ఎంఈఓ వ్యవహారంపై విమర్శలు
- విద్యాశాఖ కనీస నిబంధనలు గాలికి
- విద్యార్థుల తల్లిదండ్రులపై ఆగని ఫీ"జులుం వేధింపులు

### మేజర్ న్యూస్ పరిశీలనలో కొన్ని విషయాలు ఇలా వెలుగులోకి..

నార్పల మండలంలో లెక్కకు మించిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇందులో కొన్ని వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే చిన్న పాఠశాలలు దాదాపుగా పదికి పైగా ఉన్నాయి, మిగిలినవి ఒక స్థాయి ఉన్న పాఠశాలలే. ఆయా పాఠశాలల్లో ఎక్కడా కూడా విద్యా హక్కు చట్టం అమలు కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రశ్నించేవారు లేక విద్యాసంస్థల నిర్వాహకులు వేలకు వేలు ఒక్క అడ్వాన్సుల రూపంలోనే పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లాగుతున్నారు. విద్యార్థుల పక్షాన పోరాడాల్సిన విద్యార్థి సంఘం నాయకులు కూడా విద్యాహక్కు చట్టంపై యాజమాన్యాలను ప్రశ్నించలేకపోతున్నా రన్న విమర్శలు ఉన్నాయి. అయితే విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం కు విద్యా హక్కు చట్టం కింద కొంతమంది విద్యార్థులను తీసుకోవాల్సి ఉండగా ఇప్పటివరకు కనీసం పదిమంది విద్యార్థులకు కూడా ప్రవేశం కల్పించలేదని చెప్పుకుంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది మండలంలోని ప్రైవేట్ పాఠశాలల సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు రిపోర్ట్ చేద్దామని వెళ్ళగా ముందు ఫీజుల చెల్లిస్తే తప్ప చేర్చుకో బోమని తెగేసి చెబుతున్నట్టు అందిన సమాచారం. మరికొన్ని స్కూల్ లకు సంబంధించిన ఫీజులు అవి ఇవి అంటూ దోచుకున్న కాటికి దోచుకున్నంత అంటూ విద్యార్థుల తల్లీ తండ్రుల దగ్గర నుంచి నిర్దాక్షణ్యంగా దోచుకుం టున్నట్టు మండలంలో బహిరంగ ప్రదేశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనతో చర్చించుకుంటు న్నారు. వీటికి తోడు అర్హత లేని వారిని ఉపాధ్యా యులుగా, పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం కూడా మండలాధికారి పరిశీలించక పోవడం బాధాకరం.

మరి విద్యార్థుల తల్లిదండ్రులతో అడ్డదిడ్డంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ప్రైవేట్ విద్యాసంస్థలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం. ఈ ప్రైవేట్ విద్యా దోపిడీకి సంబంధించి ఆ విద్యాసంస్థల ద్వారా ఎవరెవరికి ఏ స్థాయిలో మామూళ్లు అందుతున్నాయి. అందువల్లే ఎన్ని ఆరోపణలు వచ్చినా అటువైపు తనిఖీలకు అధికారులు తొంగి చూడకపోవడమే అందుకు నిదర్శనమా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రభుత్వ విద్యతోపాటు ప్రైవేట్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందించేలా చొరవ చూపేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయుడిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారిని అనంతపురం జిల్లా కలెక్టర్ డా వి. వినోద్ కుమార్ వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని అనువంశిక ధర్మకర్త కె సుగుణమ్మ, ఆలయ అధికారులు, పర్యవేక్షకులు పి వెంకటేశులు, వేద పండితులు, ప్రధాన అర్చకులు కె రాఘవాచార్యులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి వారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే కసాపురంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం కు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు స్వాగతం పలుకుతూ ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను దర్శించి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్ వారి సతీమణి దంపతులను శాలువాతో సన్మానించి స్వామివారి పట్టు వస్త్రాలు, లడ్డు, స్థల చరిత్ర పుస్తకాలు, ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. తొలి ఏకాదశి పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు ఆలయ ధర్మకర్తలు, ఆలయ అర్చకులు రాకేష్ స్వామి, చెన్నకేశవ స్వామి లు తలారి పరశు రాముడు శకుంతల దంపతుల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, ప్రత్యేక పూజ సేవలలో భాగంగా 1008 సార్లు తులసిదలార్చిన, సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## గంగవరంలో ప్రసాద్ ఇంటిలో విరబూసిన బ్రహ్మ కమలాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని గంగవరం గ్రామంలో అముదాల ప్రసాద్, రాధమ్మ వారి ఇంటిలో శనివారం రాత్రి బ్రహ్మ కమలాలు విరుబూసాయి. ప్రసాద్ ఇంటిలో నాలుగు సంవత్సరాల నుంచి బ్రహ్మ కమలాలు విరుబూస్తున్నాయని తెలిపారు బ్రహ్మ కమలం శ్వేత కమలంగా అత్యంత అద్భుతమైన పుష్పం సంవత్సరంకు ఒకరోజు విరబూస్తాయని, హిందూ పురాణాలలో ఎంతో పవిత్రమైన ఈ పుష్పం బ్రహ్మ దేవుని పుష్పం కాబట్టి ఈ పుష్పలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించామన్నారు.







## ఫలించిన పయ్యావుల కృషి ...

▸▸ మొదటి పేజీ తరువాయి

నేటితో ఉరవకొండ వాసుల కన్నీటి కష్టాలకు తెరపడనుంది. 2024 ఎన్నికల్లో కూడేరు మండలం ఊదిరిపికొండ నుంచి పట్టణానికి ప్రత్యేక తాగునీటి పైపులైను తీసుకొస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి కేశవ్ ఎట్టకేలకు నిలబెట్టుకున్నారు. ఎన్నికల హామీలో భాగంగా 2025 జనవరి 1న పైపులైన్ పనులకు భూమి పూజల నిర్వహణ, కేవలం 2025 జూలై చివరి నాటికి ( 6 నెలల్లో ) వాటి పనులను పూర్తి చేసి, ఇది కదా ప్రజా ప్రతినిధి పట్టుదల అని ప్రజల నుంచి ప్రశంసలు అందుకుని , పైపులైనును 2025 జూలై 7 వ తేదీన ( నేడు ) ప్రజలకు అంకితం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ కు పట్టణ వాసులు సర్వ దా రుణపడి ఉంటామని అంటున్నారు. వివరాల్లోకి వెళితే ప్రజల తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి పయ్యావుల కేశవ్ తొలినుంచి అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారు. పట్టణవాసులు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న ప్రధాన లక్ష్యంతో గత కొన్నేళ్లుగా ఆయన శ్రమిస్తూనే ఉన్నారు. ఇప్పటికే నింబగల్లు వద్ద మూడో సమ్మర్ స్టోరేజీ ట్యాంకును నిర్మించడం పయ్యావుల కృషి ఫలితమేనని పలువురు అంటున్నారు. ఒకవైపు పట్టణ విస్తరణ, మరోవైపు జనాభా పెరుగుతున్న నేపథ్యంలో 12 ఏళ్ళ క్రితమే పీఏబీఆర్ డ్యామ్ నుంచి ఉరవకొండకు ప్రత్యేక పైపులైను తీసుకొచ్చి, కుళాయిలకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత ను ఆయన సొంతం చేసుకున్నారు. అయితే పట్టణం వేగంగా విస్తరిస్తున్న వేళ గత వైకాపా ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో తాగు నీటి వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పట్టణములో నీటి సరఫరా జటిలంగా మారింది. దీంతో పట్టణ ప్రజలు ఎదుర్కొన్న తాగునీటి అవస్థలు వర్ణనాతీతం. గత సాధారణ ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా చూసిన పయ్యావుల కేశవ్ ఆ రోజే తాగునీటి ఇబ్బందులను తీర్చే బాధ్యత తనదంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి రూ 16.50 కోట్లతో 18 కిలోమీటర్ల మేరకు ఉరవకొండ వరకు ప్రత్యేక తాగునీటి పైపులైను కేవలం ఆరు నెలల్లో పూర్తి చేసి , ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను మంత్రి కేశవ్ నిలబెట్టుకున్నారు. పైపులైను జూలై 7 వ తేదీ ( సోమవారం) ప్రారంభించి, మరో మూడు దశాబ్దాలు ఉరవకొండలో తాగునీటి సమస్య రాకుండా చూడడమే లక్ష్యంగా తన విజయ ప్రస్థానాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నారు.

### గత వైకాపా ప్రభుత్వ నిర్వాకమే పట్టణంలో తాగునీటి సమస్య ...

పట్టణంలో తాగునీటి సమస్య జటిలం కావడానికి గత వైకాపా ప్రభుత్వ అసమర్థతే కారణ మని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలు వారికి ఐదేళ్లు అధికారాన్ని కట్టబెడితే, వారు గ్రామీణ తాగునీటి పథకాన్ని భ్రష్ట పట్టించారన్న విమర్శలు లేకపోలేదు. పట్టణంలో అనుమతులు లేని కుళాయిలను ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడపడితే అక్కడ వేసి , కుళాయిల వెంబడి తాగునీటిని సరఫరా చేయకుండా అవినీతిని ప్రవహింప చేయడమే ఇందుకు ప్రత్యక్ష సాక్షాలుగా ప్రజలు గుర్తు చేస్తున్నారు. వారు ఏ రోజు నీటి సమస్యను తీర్చే చర్యలను చేపట్టిన దాఖలాలు మచ్చుకైనా లేవని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఉన్న నీటి వనరుల నుంచి కూడా సక్రమంగా నీటిని సరఫరా చేయించడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆరోపిస్తున్నారు. 2019 మార్చి వరకు పట్టణంలో కుళాయిలకు రోజు విడిచి రోజు తాగునీరు వస్తే, వైకాపా ప్రభుత్వ హయాంలో 20 రోజులకు ఒకసారి కూడా నీరు రావడం లేదని ప్రజలు వాపోయిన పరిస్థితి. పట్టణ వాసులు తాగునీటి సమస్యను తీర్చాలని నాయకుల దృష్టికి తీసుకుపోతే వారు కేవలం ప్రకటనలు, ప్రచార ఆర్భాటంతో కాలం వెలగదీసినట్లు విమర్శిస్తున్నారు. చివరికి 30 రోజులకు ఒకసారి నీరు వచ్చే దుస్థితిని తీసుకొచ్చారని పెద్ద ఎత్తున ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎట్టకేలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎన్నికల ప్రచారంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానన్న తన హామీని నిలబెట్టుకున్నారని పట్టణ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు అందుకోవడం శుభ పరిణామం.



## డ్రోన్ కెమెరాతో పోలీస్ నిఘా



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ పరిధిలోని అమగొండపాలెం, కర్ణాటకనాగేపల్లి,వెంగళమ్మ చెరువు, వీరచిన్నయ్యపల్లి ప్రాంతాలలో పొలాలు, శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా డ్రోన్లతో నిఘా జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాలతో, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో, రూరల్ ఎస్ఐ లింగన్న, తన సిబ్బంది స్టేషన్ పరిధిలో డ్రోన్ ఎగురవేశారు. జిల్లాలోని మండల కేంద్రం శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా పోలీసులు డ్రోన్లతో నిఘా వేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆ పోలీసు స్టేషన్ పరిధుల్లో డ్రోన్ ఎగురవేశారు. ఓపెన్ డ్రింకింగ్, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా శివారు ప్రాంతాలతో పాటు తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి డ్రోన్ పంపి నిఘా ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టే వేసే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు.

## చెన్నకేశవ ఆలయానికి రూ.1లక్ష విరాళం



ధర్మవరం మేజర్ న్యూస్:పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయానికి ధర్మవరంకు చెందిన రైస్ మిల్ యజమాని గంగిరెడ్డిదంపతులు రూ.1లక్ష విరాళాన్ని ఆలయాయ అడహక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టిజగదీశ్కు అందజేశారు. ఆలయంలో అన్నప్రసాద శాలకు గంగిరెడ్డి రూ.1లక్ష విరాళాన్ని అందజేసినట్టు ఆలయ చైర్మన్ తెలిపారు. అనంతరం స్వామివారికి గంగిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దాతలను సన్మానించారు.

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో తొలి ఏకాదశి పుణ్యప్రదమైన రోజు సందర్భంగా బాపూజీ నగర్లో వెలసిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో బాపూజీ నగర్ గ్రామ పెద్దలు, భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తొలి ఏకాదశి పుణ్యప్రదమైన రోజునే శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళతారని పురాణోక్తి అంతేగాక మహారాష్ట్రలోని పండరీపురం నందు పండరీకుడని భక్తునికి స్వయంభుగా దర్శనమిచ్చిన శ్రీ విఠల పాండురంగడు సతీ సక్కుబాయికి మోక్షమును ఈ పర్వదినమున అనుగ్రహించును అని అన్నారు. అలాగే ఈ పర్వదినమున కోరిన కోర్కెలు తీర్చే గ్రామ పెద్దమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుమో శీన, నాగరాజు, ఆంజనేయులు, మోహన్ బాబు, రవికుమార్ ఆదెన్న, మహేష్, అశోక్, నరేంద్ర (నాని), వాసు, భరత్ బాలాజీ, జగదీష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జీవీఎల్ నరసింహులు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి : మండల కేంద్రంలోని శ్రీ దుర్గా వీరభద్ర స్వామి దేవాలయాన్ని మాజీ రాజ్యసభ అధ్యక్షుడు, బీజేపీ నాయకులు, జీవీఎల్ నరసింహారావు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం లేపాక్షిలోని వీరభద్ర స్వామి వారికి పూజ లు చేశారు. ఆలయం లోని ఏడు పడగల నాగ శిల్పం, నేలకు తగలని రాతి శిల్పం, నంది విగ్రహాలను తిలకించారు. జీవీఎల్ మాట్లాడుతూ లేపాక్షి ఒక అందమైన శిల్ప కళ ఉన్న చారిత్రాత్మక కట్టడమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమనందన్, మండల కన్వీనర్ నరసింహ మూర్తి తిరుపతి బీజేపీ ఇంచార్జ్ పార్థసారథి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, పరిగి ఇంచార్జ్ గోపాల్ రావు, బద్రీనాథ్, అంజి, ఇతర బిజెపి నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కార్యక్రమంపై గ్రామసభలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఆదివారం అంతర్జాతీయ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని గ్రామ సచివాలయం నందు ఎంపీడీవో రఘునాథ గుప్త నేతృత్వంలో సర్పంచ్ పంచరత్నమ్మ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. పంచాయతీ లో శాఖల వారిగా అభివృద్ధి పనులపై వివరించారు. కార్యక్రమంలో ఏ పి ఎం రమణప్ప, ఏపీఓ మంజునాథ్, సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇళ్లు కూలగొట్టకుండా చూసే బాధ్యత నాది

## – చంద్రబాబు కాలనీ వాసులకు ఎమ్మెల్యే కాలవ భరోసా



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మీ ఇళ్ల జోలికి ఎవ్వరూ రాకుండా, వాటిని కూలదోయకుండా చూసే బాధ్యత పూర్తిగా తాను తీసుకుంటానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా కల్పించారు. అవసరైతే మీ ఇంటి ముందు తాను కూర్చుని అడ్డుకుంటానని స్పష్టం చేశారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని చంద్రబాబు కాలనీని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏడాది కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, తల్లికి వందనం పేరుతో కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి ఏడాదికి 13 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. వీటితోపాటు వైకాపా పాలనలో స్తంభించిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభించామని పేర్కొన్నారు. వైకాపా పాలనలో చంద్రబాబు కాలనీ వాసులను ఖాళీ చేయించే ఎత్తుగడను తాను దగ్గరుండి తిప్పి కొట్టామన్నారు. కాలనీ ప్రజలు సొంత ఇంటిలో నిర్భయంగా జీవించేందుకు అప్పుడే పోరాడానని అలాంటిది మన ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు ఖాళీ చేయిస్తానని ప్రశ్నించారు. ఇక్కడ జీవిస్తున్న వారు ఎవ్వరు ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా ఉండవచ్చన్నారు. కాలనీ సమీపంలో రైల్వే వంతెన వెళ్తున్నందున కొందరు అనవసర భయాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మీ ఇండ్లలో క్షేమంగా ఉండేలా చూసే బాధ్యత తనదన్నారు. ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు పంపిస్తున్న వాటి గురించి ఎవ్వరు ఆలోచన చేయాల్సిన అవసరం లేదన్నారు. అధికారులతో తాను మాట్లాడతానని, మరి అవసరమైతే... ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లి మీరు నిర్భయంగా మీ ఇళ్లలో జీవించే అవకాశం కల్పిస్తామన్నారు. ఒకవేళ రైల్వే వంతెనకు అడ్డుగా ఏమైనా ఇల్లు ఉంటే ఆ ప్రాంతంలో వారికి మాత్రం అనువైన స్థలాలను ఎంపిక చేసి ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. అపార్ట్మెంట్లోనైనా వారికి కొత్త భవనాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. మీకు నచ్చిన చోట ప్రత్యమ్నాయం చూపించిన తర్వాతే ఇల్లు ఖాళీ చేయిస్తారని అప్పటి వరకు స్వేచ్ఛగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వాకబు చేశారు. సాంకేతిక కారణాల వల్ల లబ్ధిదారుల్లో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే రాబోయే రోజుల్లో తప్పక అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మంచి పాలన అందిస్తూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఈ ప్రభుత్వానికి మీ ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జీ నాగరాజు నాయక్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, టంకశాల హనుమంతు, పొరాళు పురుషోత్తం, కరెన్న జిలాన్ , వై.వెంకటేశులు, లోకేష్ , కావలి రవి , పైతోట అంజి, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా పి. చంద్ర శేఖర్ నియామకం



హిందూపురం మేజర్ న్యూస్: అనంతపురం పట్టణం, సెంట్రల్ లైబ్రరీ హాలు నందు ఆదివారం లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత సాహితీ ఉత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహితీ వేత్తలు, కవులు, రచయితలు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ పదవీ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా తన కలం గళం ద్వారా కవితా గానం చేసిన యువకుడు, తెలుగు భాషా సాహిత్య పరిరక్షణ కోసం పాటుపడే కృషీవలుడు, హిందూపురం పట్టణవాసి, కవి, రచయిత, గాయకుడు,శేఖర్ అకాడమీ కరెస్పాండెంట్ పి.చంద్రశేఖర్ కి లేపాక్షి ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అదేవిధంగా శేఖర్ ను లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షుడు వడ్డి సుధాకర్ పూల మాలలతో,శాలువాతో సత్కరించి,అవార్డును బహూకరించడం జరిగింది. కార్యక్రమంలో అశోక్కుమార్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శైవ క్షేత్రం హేమావతి గ్రామం నందు ప్రసిద్ధి వాంచిన శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ఆదివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం , ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించినట్లు తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి పండుగ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవతో త్రాగునీరు మరియు కాల కృత్యాల మరుగుదొడ్ల తదితర సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తెలిపారు.

# అనంత నగర ఫ్లైఓవర్కు "ఏకలవ్య" నామకరణం చేయాలి

## – ఏకలవ్యుడు జయంతి వేడుకలలో ఎరుకుల సంఘం నాయకుల డిమాండ్



అనంతపురం మేజర్ న్యూస్: సాధన, ఏకగ్రతలతో లక్ష్యాన్ని సాధించవచ్చని ఏకలవ్యుడు నిరూపించారని పలువురు ఎరుకుల పెద్దలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 28వ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో ఎరుకుల సంఘ నేతలు వై. వెంకటరామయ్య, రామాంజనేయులు, గుజ్జల మనోహర్ ల ఆధ్వర్యంలో ఎరుకుల మూల పురుషుడు ఏకలవ్యుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఎరుకుల సంఘ నేతలు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయాలని, నగరంలో నిర్మించిన ఫ్లైఓవర్కు "ఏకలవ్య" నామకరణం చేయాలని ప్రధానంగా ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి ఆ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మునిసిపల్ కార్పొరేషన్ లో 28వ డివిజన్ ను రోస్టర్ ప్రకారం ఎస్టీలకు రిజర్వ్ చేయాలన్నారు. ఆంక్షలు లేకుండా ప్రతి ఎస్టీ కుటుంబానికి ఎస్టీ సర్టిఫికెట్ ఆధారంగా 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించాలన్నారు. ఎరుకుల కార్పొరేషన్కి ప్రత్యేక నిధులు కేటాయించి పేద ఎరుకులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు డివిజన్ ప్రజలు మాట్లాడుతూ.. ఈ జయంతి వేడుకలు గిరిజనుల ఐక్యత, సాంస్కృతిక అవగాహనను చాటిచెప్పాయని ఆనందం వ్యక్తం చేశారు. గిరిజనుల సమాజ అభివృద్ధికి సంబంధించిన అనేక డిమాండ్లను ముందుకు తీసుకురావడం శుభప్రదమన్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలిచాయని, ఎరుకల ఉనికిని నిలిపే దిశగా ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవింద్, గుంతకల్ రెవిన్యూ డివిజన్ సభ్యులు ఎల్చిలి శ్రీరాములు, యువసైన్యం అధ్యక్షుడు పోలా వీర, చిరంజీవిలతో పాటు ఎరుకుల సామాజిక నేతలు, స్థానిక గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కాణిపాకం, తిరుమలను
# సందర్శించుకున్న పరిటాల కుటుంబం

**కాణిపాకం వినాయకుడికి ప్రత్యేక పూజలు**
**తొలి ఏకాదశి సందర్భంగా తిరుమల**
**వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం**
**పరిటాల శ్రీరామ్ కుమారుడు, కుమార్తెకు**
**కేశఖండన, మొక్కుల సమర్పణ**



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు కాణిపాకం, తిరుమల క్షేత్రాలను సందర్శించుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, ఆమె చిన్న కుమారుడు పరిటాల సిద్ధార్థ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా కాణిపాకం క్షేత్రానికి వెళ్లారు. అక్కడ వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుమల క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పరిటాల శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్ర, కుమార్తె అమైరా రవీంద్ర కు కేశఖండన చేయించి.. మొక్కులు తీర్చుకున్నారు. తొలి ఏకాదశి లాంటి పర్వదినాన వినాయకుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కాణిపాకం వినాయకుడితోపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు బలాన్ని ఇవ్వాలని కోరుకున్నామన్నారు.

# వైభవంగా రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో ముద్దిరెడ్డిపల్లిలో తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆలయంలో స్వామివారికి వివిధ నైవేద్యములతో విశేషాలంకరణ సేవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైభవంగా రథోత్సవం కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా ముదిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథోత్సవమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల చెక్కభజనలతో భక్తి గీతాలతో అద్భుత నృత్యాలతో అందరిని అలరించారు. రథోత్సవం ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి ముదిరెడ్డిపల్లి ప్రధాన రహదారుల మీదుగా కొనసాగింది. ఆలయ కమిటీ వారు భక్తాదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు మద్దన జయరాములు, అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్ (స్వామి) ఆలయ ధర్మకర్త చింతా గోపాల్, ఉపాధ్యక్షులు మంజునాథ్, సెక్రెటరీ డీసీ రఘు, ఎం శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రెటరీ పామీశెట్టి రంగా, విశ్వనాథ్, ట్రెజరర్ చింతా రామాంజనేయులు, చింత గోపాల్, సలహాదారులు ఎంసీ ఓబులేసు, సురువు రామాంజనేయులు, నీలూరి వెంకటరాముడు,ఆలయ కమిటీ మెంబర్లు, పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతుల ఉత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుంతపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఏకాదశి పండుగ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఏకాదశి పండుగ సందర్భంగా మొదటి రోజు ఆదివారం గ్రామంలోని మహిళలు, పిల్లలు జ్యోతుల ఉత్సవం నిర్వహించి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే దేవాలయం ప్రత్యేకంగా అలంకరించి, స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మొహరం వేడుకలలో పాల్గొన్న బండారు కుటుంబ సభ్యులు

**ముడుపులు చెల్లించిన టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి**

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని మొహరం వేడుకలు సందర్భంగా పీర్ల చావడిలలో చక్కెర చదివింపులు ఇచ్చి,స్వామివార్లకి ముడుపులు చెల్లించినట్లు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మాతృమూర్తి టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి రవి కుమార్ ఎమ్మెల్యే సోదరి బండారు కిన్నెర శ్రీ,ఎమ్మెల్యే సోదరుడు బండారు సాయి పవన్ తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా తమ స్వగ్రామమైన శింగనమలలోని ప్రతి చావిడిని దర్శించి ప్రతి చావిడిలోనూ చక్కెర చదివింపులు చదివించి అదేవిధంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు ముడుపులు చెల్లించడం తమ కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని తెలియజేశారు.మొదటగా దర్గాలోని శ్రీ మసూద్ స్వామి కి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.ముఖ్యంగా దర్గాలో వెలసిన వెండిదేవుడు,గొల్లగేర్ లో వెలసిన అక్బర్ స్వామి,కొండమీద రాయుడు,గండ్లగండ్ల దేవుడు,మున్నాళ్ళకల దేవుడు,దడంపూల దేవునికి ప్రత్యేక ముడుపు కార్యక్రమాలు చెల్లించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ,ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,టిడిపి నాయకులు కాయల అనిల్ కుమార్ యాదవ్ , పట్నం నాగేష్ , కాయల రమణ,మాసూల చంద్ర,ప్రకాష్ ,శివపురం ఎర్రిస్వామి,మహేష్ ,సురేష్ ,బోయ సుధాకర్ ,డీలర్లు మసూద్ వలి,సత్తిబాబు,శివ,పలువురు టిడిపి కార్యకర్తలు,భక్తాదులు పాల్గొనడం జరిగింది.





## మొహరంను శాంతియుతంగా జరుపుకోవాలి

**ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** మొహరం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ప్రజలకు విన్నవించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొహరం పండుగను సమాజంలోని అన్ని వర్గాలు పరస్పర గౌరవంతో సామరస్యంతో జరుపుకోవాలి. చావిడి వద్దకు భక్తులు వచ్చే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎవరైనా గొడవలు సృష్టించి ప్రజాశాంతికి భంగం కలిగించాలని ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## పేదలకు కంటి చూపు ప్రసాదించడం ఓ వరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పేదలకు కంటి చూపు ప్రసాదించడం ఓ వరం లాంటిదని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో యువర్స్ ఫౌండేషన్, బెంగుళూర్కు చెందిన నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వనివారణ సంస్థలు సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో 78 మందికి కంటి పరీక్షలునిర్వహించి అందులో 48 మందిని శస్త్ర బిచికిత్సలకు ఎంపికచేసినట్టు పౌండేషన్ అధ్యక్షుడు నాగేంద్ర తెలిపారు. ఈ వైద్యశిబిరం నిర్వహణకు సహకరించిన దాతలు పూజారి వెంకటరామ డు,లక్ష్మీదేవిల జ్ఞాపకార్థ కుటుంబసభ్యులు జగదీశ్ను సన్మానించారు. ఈ కార్యక్ర మలో యువర్స్ పౌండేషన్ కోశాదికారి వంకదారి మోహన్, క్యాంప్ చైర్మన్ చాం ద్ బాషా, పీఆర్ఓ రాధాకృష్ణ, సభ్యులు కేతాలోకేశ్, మల్లికార్జున, రమేశ్బాబు, వైకే శ్రీనివాసులు, పోలా ప్రభాకర్, షేక్ సికిందర్ పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో గత సంవత్సరం నుంచి రాప్తాడు నియోజకవర్గం లో అనేకమార్లు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ఆదివారం రామగిరి మండలంలోని ,పోలేపల్లి గ్రామంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని మార్క్ హాస్పిటల్ అనంతపురం వారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా కీర్తిశేషులు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో 150 మందికి దాకా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ చౌదరి, మండల సీనియర్ నాయకులు లింగా శ్రీధర్ నాయుడు, కుంటిమద్ది మారుతి ప్రసాద్ ,బీసీ సెల్ అధ్యక్షుడు మురళి, టిడిపి నాయకులు తిమ్మా నాయుడు, శ్రీనివాసులు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు దాదు ,యూనిట్ ఇంచార్జ్ నారాయణ చౌదరి, బోయపాటి నారాయణ ,బూత్ కన్వీనర్ గోపి, వెంకటేష్, అక్కంపల్లి చంద్రాయుడు, రఘు రాములు, ప్రేమ కుమార్ ,పోలేపల్లి పంచాయతీ యూత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల అభివృద్ధికి కృషి చేయండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి 4 కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని (నిరుపేదలు) బంగారు కుటుంబాల అభివృద్ధికి దత్తత తీసుకొని దాతలు సహాయంతో వారు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు పి 4 కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో సర్వే చేయడంతో 1609 బంగారు కుటుంబాలు వున్నాయని, వారిని దాతలు ముందుకు వచ్చి, చేయుత నివ్వాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్, గిరిధర్ గౌడ్, నాగరాజు, పచ్చ అశోక్ కుమార్, నిమ్మల శ్రీధర్, శ్రీనివాసులు, వేణు, రాజారెడ్డి, ఋషభ చాంద్ భాషా, అనుమోలు హరి, గంగంపల్లి సుబహాన్, జాంపుల అచ్యుత్ చౌదరి, రోహిత్, ఆదియాదవ్, సోమశేఖర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన

## - మండల కన్వీనర్ ప్రభాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మారుమూల గ్రామాలలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించినట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కొండగట్టు పల్లి, తప్పెట వారి పల్లి, చెంచుగారిపల్లి, మదన్నగారిపల్లి తదితర గ్రామాలలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృ ద్ధి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆలోచనతో గత ఎన్నికల్లో కూటమికి అండగా నిలిచామని, తమ నమ్మకం ఒమ్ము కాకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్న ఇచ్చిన హామీల మేరకు పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టడం హర్షినియమని, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మరిన్ని పథకాలు చేపట్టాలని పలు గ్రామాల్లో ప్రజలు నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామా లలో నెలకొన్న సమస్యలను ప్రజలు నాయకుల దృష్టికి తేగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్ల బాబి, నరసింహ యాదవ్, రవి, ఐ టీడీపీ రాజు, కనుమ చంద్ర, హేమలత, సూర్య శేఖర్‌రాజు, మహబూబ్ పీరా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు..

## - రూ. 55,800, నగదు 8,మంది అరెస్టు..

## - 5, ద్విచక్ర వాహనాలు 8 సెల్ ఫోన్లు స్వాధీనం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం లోని మదిరేబైలు తాండ ఫారెస్ట్ లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐలు లింగన్న, కృష్ణ మూర్తి, వారి సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 8,మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,55,800, నగదు, 5, ద్విచక్ర వాహనాలు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లు,లింగన్న, కృష్ణమూర్తి తెలిపారు. జూదరులపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.


# ఘనంగా ఏకలవ్య జయంతి



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో ఎరుకల ఉద్యోగ, ఉపాధ్యా య, కుల సంఘాల నాయకుల ఆధ్వ ర్యంలో ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు ఎరుకల చరిత్ర కు మూలపురుషుడైన ఏకలవ్యుని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవరకొండ శ్రీనివా సులు మాట్లాడుతూ ఏకలవ్యుడు అస్త్ర శస్త్ర, విలు విద్య, అనేక వన మూలికలతో వైద్యం తెలిసిన శాస్త్రవేత్త, వన్యప్రాణులను రక్షించే మహావీరుడు మన ఏకలవ్యుడు అని,ఏక సంతాగ్రాహి అయిన ఏకలవ్యుడు తన తండ్రి వద్దనే అనేక అస్త్రశస్త్ర విలువిద్యలను నేర్చుకున్నాడని తెలియజేశారు. ఏకలవ్యుని జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు ఏకలవ్య వారసులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చలపతి ,నాగభూషణం, రాజుగోపాల్ ఉద్యోగులు రామాంజనేయులు, నారాయణ స్వామి, వెంకటరమణ ,రిటైర్డ్ ఏ.ఎస్.ఐ సుబ్బారావు , బిల్డర్ గంగులప్ప, కుల సంఘ నాయకులు ఆదెప్ప, వి.వెంకట రమణ ,వెంకట నారాయణ,గంగయ్య, రాజు,చిన్న రెడ్డప్ప , జయరాం, రామ్మూర్తి, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని 20 వార్డు 96 బూత్ పరిధిలో ఆదివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరక క్లస్టర్ ఇన్చార్జ్ సాలంకి హనుమంతరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ హనుమంతరావు బూతు పరిధి లోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఏడాదిలోని 90% పైగా అమలు చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని తెలియజేశారు. ఇప్పటికే కదిరి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వార్డు పరిధిలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న తీసుకొస్తే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు వివరించి పరిష్కారానికి త్వరం చూపుతామని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓబులేసుని కొండ అభివృద్ధికి సహకరించండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి సమీపంలో కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామి అభివృద్ధికి కృషి చేయాలని ఓబులేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు కోరారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కొండ క్రింది భాగాన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ వాసుదేవ రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొండ క్రింది భాగాలు కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి దశకు చేరుకుంది. అందులో పెళ్లి కుమార్తె, కుమారుడు విడిది గదుల నిర్మాణానికి కొత్తపల్లి బావిరెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. కళ్యాణ వేదిక నిర్మాణానికి వెంకటగారి పల్లి రాంభూపాల్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొండపై భాగాన దీప స్తంభం ఏర్పాటుకు సిద్ధం చేశామని దీపస్తంభం సైతం కొండపైకి తరలించామని దానిని వారం లోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొండపైకి భక్తులు వెళ్లడానికి ప్రస్తుతం మట్టి రోడ్డు మాత్రమే కలదని వర్షాలు కారణంగా ప్రతి ఏడాది దారి గుంతల మయం అవుతుందని భక్తులు వెళ్లడానికి అసౌకర్యంగా ఉందని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొండపైకి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఆలయ సమీపంలో రెండు రోజులు పాటు ఉన్నదాన కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు



నిర్వహిస్తున్నామని ఇందులకు ఏకాదశి తొలి రోజున వాసుదేవ రెడ్డి రెండవ రోజు బూచేపల్లి , ఈడిగ రామప్పకుమారులు అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా మండల వాసు లే కాక ఇతర మండలాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఓబులేసునికి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి పెద్ద వెంకటరామప్ప, ఓబులేసు శ్రీరాములు కొండపై భక్తులకు ఎలాంటి అ సౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, దయ్యాల ఉమాపతి పి రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, గూడూరు శంకర్, జయరామిరెడ్డి, చెన్నయ్య, ఆనంద్ , ఓబుల్ రెడ్డి, వెంకట్ గారి పల్లి శంకరప్ప, పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం ప్రాంగణం నందు డిప్యూటీ ఇన్చార్జి ఎంపీడీవో సుధాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీఓ శివన్న పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలోనే గ్రామం ఎప్పుడైతే అభివృద్ధి చెందుతుందో అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఏపీఓ శివన్న తెలిపారు. ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గ్రామ అభివృద్ధికి తమ వంతు గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వేలాది రూపాయలను హెచ్చిస్తుందని ఆయన తెలిపాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వాటిని అమలుపరిచే దిశలో అందరమూ కృషి చేయాలని సుధాకర్



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం ముత్యాలప్ప, తెదేపా మహిళ మండల నేత లక్ష్మీదేవి, విజయమ్మ, సీసీ గోపాల్, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

## - పెనుగొండ డిఎస్పి నరసింగప్ప



మడకశిర మేజర్ న్యూస్: ఇటీవలే మనూరు గ్రామం లో వృద్ధురాలు హ త్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని పెను గొండ డి.ఎస్.పి నరసింగప్ప తెలిపారు. స్థానిక పట్టణంలో ని పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప ఆదేశాల మేరకు సిఐ నగేష్ బాబు ఇటీవలే మనూరు వృద్ధురాలు హత్య కేసులో నిందితులు చౌడప్ప, ఊర్మిళాదేవి కలిసి మండల పరిధిలోని మనూరు గ్రామానికి చెందిన ముత్తక్కను హత్య చేసిన ఘటనలో నిందితులను అరెస్ట్ చేసామని వారు తెలిపారు. నిందితులు తెలిపిన సమాచారం మేరకు వృద్ధురాలు ముత్తక్కను వారి ఆర్థిక అవసరాల కోసం నిందితులు మృతురాలు ఇంటి ముందు ఉన్న మనవడితో కలిసి ఒంటరిగా ఉన్న ముత్తక్కను చంపి ఆమె వద్ద ఉన్న బంగారు సొమ్ములను తీసుకొని తన అప్పులు తీర్చుకోవాలని రాత్రి సమయంలో నిద్రిస్తున్న వృద్ధురాలు ముత్తక్కను తల దిండుతో అదిమిపెట్టి అక్కడే ఉన్న ఇనుప రాడ్ తో ఆమె గొంతుపై పెట్టి గట్టిగా నొక్కి చంపేశామని నిందితులు నేరం ఒప్పుకున్నారన్నారు. వృద్ధురాలు చనిపోయిన అనంతరం బీరువా యొక్క తాళాలు తీసుకుని బీరువాలో ఉన్న 25వేల రూపాయల నగదును ఆమె ఒంటిపై ఉన్న బంగారు మెడచెట్టును వెండి కాలు పట్టీలను తీసుకొని వారి వారి ఇళ్లలో ఆ రోజు రాత్రి నిద్రించామని నిందితులు ఒప్పుకున్నారని వారు తెలిపారు. హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు నగేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గొల్ల హట్టి పరిసర ప్రాంతాలలో పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షుడు కేవీఎం శివకుమార్ యాదవ్ మరియు వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ తెదేపా అధ్యక్షుడు ఎంజారప్ప, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్, బూత్ ఇంచార్జ్ నాగన్న, ఈ షాప్ మంజునాథ్, జాలి బావి ఈరలింగప్ప, సీనియర్ నాయకులు కాంతా రాజు, మంజునాథ్, దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్యకర్తల సమావేశం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక గీత మందిరంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు నేడు (సోమవారం ) ఉదయం10 గంటలకు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామ కమిటీలు, గ్రామ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా ప్రసాద్ లు పేర్కొన్నారు.

# పేకాటకు పుట్టపర్తి నిలయంగా మారింది..

**- వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి - సూపర్ సిక్స్‌తో అందరినీ ముంచాడు - జిల్లా పరిశీలకులు రమేష్ రెడ్డి..**

**- అక్రమ కేసులతో కార్యకర్తలను వేధిస్తున్నారు - మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి..**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాంతం జూద కేంద్రాలకు, గంజాయి సరఫరాకు నిలయంగా మారిందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి లోని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పుట్టపర్తికి స్వామివారి దర్శనం కొరకు వచ్చేవారని, నేడు ఈ ప్రాంతానికి చెందిన వారే కాకుండా కడప జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి పేకాట కొరకు పుట్టపర్తికి వస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో పేకాట శిబిరాలతో పాటు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం అధికమైనప్పటికీ పాలకులు వాటిపై ఎందుకు దృష్టిసారించ లేదన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం 143 హామీలను ఇచ్చిందని, వాటిని నెరవేర్చడానికి వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి ఏడాదికి లక్ష రూపాయల వరకు వివిధ పథకాల ద్వారా లభించేదని, కూటమి ప్రభుత్వం ఏడాది దాటిన ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. బాబు షూరిటీ... మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వాట్సప్ గ్రూపుల ద్వారా వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని జిల్లా పరిశీలకులు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు వెన్నుపోటు చాలా సహజంగా చేస్తాడని, అన్నదమ్ములు.. వావి వరుసలు లేకుండా చేస్తాడన్నారు. అధికార పీఠం కోసం పాదయాత్రలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ చాలా హామీలు ఇచ్చారని వాటిని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిందని ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డిపై బురద జల్లి కార్యక్రమం తప్ప చేసిన అభివృద్ధిని చెప్పుకునే పరిస్థితిలో వారు లేరన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్ గా మిగిలిపోతాడని, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో ఆయన విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా నాయకులు కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారు భవిష్యత్తులో ఇక్కడే ఉంటారని వారిని గుర్తు పెట్టుకోవాలన్నారు. కొత్తచెరువు మండలంలో 14 మందిని ఓ కేసులో అక్రమంగా జైలు పాలు చేశారని, ఎమ్మెల్యే పల్లె సింధూర తెరచాట బొమ్మగా మిగిలారన్నారు. రాజకీయ కక్షలతో గ్రామాలలో పచ్చని మామిడి చెట్లను నరుకుతున్నారని, ఈ పాపం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని వదిలిపెట్టదన్నారు. అంతకుమునుపు బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మాజీ అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డిలు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను నాయకులను విస్మరించి, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం వల్ల గ్రామాలలో నాయకులతో పని లేకుండా పోయిందన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు సైతం వాలంటీర్లు చెప్పిన విధంగా నడుచుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఫలితంగా ఓటమి చవిచూసామన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రవి నాయక్, రూరల్ కన్వీనర్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో అనంత నగరం

**- గంజాయి అమ్ముతున్న మహిళను ట్రేస్ చేసి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా టీవీ టవర్ సమీపంలోని కాలనీలో నివాసం ఉంటున్న మహిళ బెగ్గర్స్ కు గంజాయిని అమ్ముతూ ఉందన్న,,పక్కా సమాచారంతో గంజాయి అమ్ముతున్న మహిళను ఎక్సైజ్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకున్నారు. గంజాయిని ఎవరైనా అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. స్మశాన వాటికల్లోనూ ,రైల్వే స్టేషన్ వద్ద, స్కూలు విద్యార్థులకు గంజాయిని, అలవాటు చేసి గంజాయి మత్తులో విద్యార్థుల జీవితాలను, నిర్వీర్యం చేస్తున్న , పరిస్థితి. విద్యార్థుల జీవితాలతో చెలగాటలు ఆడుతున్న ఇలాంటి గంజాయి విక్రయయదారులపై పూర్తిస్థాయి లో చర్యలు తీసుకోవాలని అనంతపురం ప్రజలు



కోరుకుంటున్నారు. అనంతపురం నగరంలోని పలుచోట్ల సుమారు 10, మంది ముఠాలుగా ఏర్పడి, గంజాయి అమ్మకాలు చేస్తున్నారని పూర్తిస్థాయిలో విచారణ చేస్తే నగరంలో మొత్తం 20 మంది దాకా గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం,, తూతూ మంత్రంగా దాడులు చేయడం తప్ప పూర్తిస్థాయిలో గంజాయి విక్రయ దారులను అరికట్టే పని, చేయడం లేదని తీవ్ర విమర్శలు ఉన్నాయి ..పూర్తి స్థాయిలో విచారణ చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గత కొన్ని రోజులుగా మద్యం మత్తులో, గంజాయి మత్తులో ఉన్న యువత ను వారి తల్లిదండ్రులు మానసిక వైద్యులను, బెంగళూరు తదితర ప్రాంతాలకు తీసుకెలి,రీహబిలేషన్ సెంటర్లకు చేర్పించి వారికి గంజాయి మాన్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అనంతపురం నగరంలోని టీవీ టవర్ బుడ్డప్ప నగర్ లోనూ.. గుంతకల్లు సమీపంలోని పలు ప్రాంతాల్లోనూ గంజాయి దారులు ఉన్నారని సమాచారం.

## మాజీ రాజ్యసభ సభ్యులకు సన్మానం..

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మాజీ రాజ్యసభ సభ్యులు జాతీయ అధికార ప్రతినిధి, జీవీఎల్ నరసింహారావు కుటుంబ సమేతంగా లేపాక్షి ఆలయ దర్శనానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు జయచంద్ర పాల్గొని జీవీఎల్ నరసింహా రావుకి పూలమాలలు వేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, ఎస్సీ సెల్ లో రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమర్, తిరుపతి జిల్లా బిజెపి ఇన్చార్జి పిడి పార్థ సారథి, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, లేపాక్షి మండల బిజెపి మాజీ అధ్యక్షులు బద్రీ నాథ్, చిలమత్తూరు అరుణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఏకాదశి ప్రత్యేక పూజలు

హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్: ఏకాదశి సందర్భంగా దాల్వాటం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించారు, స్వామి వారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్,కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేశారు, భక్తాదులకు అన్న తీర్థ ప్రసాదాలను ఆలయం కమిటీ వారు అందించారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆ ప్రాంత మంతా జనాలతో కిక్కిరిసిపోయింది. ఆలయం పునరుద్ధరణ జరుగు తుండడంతో భక్తాదులు తమ దాతృత్వాన్ని చాటుకోవాలని ఆలయ నిర్మాణంలో తమ వంతు సాయం అందించాలని ఆలయ అర్చకులు, కమిటీ వారు భక్తులను కోరారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలు ఎనలేనివి - బిజెపి నేతలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసంఘ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని అనంతపురం జిల్లా బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖర్జీ చిత్రపటానికి బిజెపి జిల్లా రథసారథి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర నాయకులు కన్నంపల్లి చిరంజీవి రెడ్డి , దుద్దుగుంట వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఓలేటి రత్నయ్య, అశోక్ రెడ్డి , బిజెపి కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా సీనియర్ నాయకులు ఓలేటి రత్నయ్య మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ అంశంలో ఆర్టికల్ 370 గురించి, భారతదేశంలో ఒకే దేశం, ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని ఉండాలని వారు అప్పటి ప్రభుత్వంపై పోరాటాలు చేసి జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతీయ జన సంఘం పార్టీని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సహాయంతో 1951న ఏర్పాటు చేసి దేశంలో ఉన్న అనేక అంశాలపై పోరాటాలు చేస్తూ, దేశానికి ,పార్టీకి ఎనలేని కృషి చేశారన్నారు. , భారతీయ జన సంఘం నుంచి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెంది నేడు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందని తెలిపారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లాలి

**-పాలకవర్గం లో యువకులకు స్థానం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది**
**-క్లబ్బు ఇంటలేషన్ ఆఫీసర్ గోపా నరసింహులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం లయన్ క్లబ్ సేవలందించడంలో జాతీయస్థాయిలో నే ఓ ప్రత్యేకతను సాధించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని లయన్స్ క్లబ్ ఇంటలేషన్ ఆఫీసర్ గోపా నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరంలోని లక్ష్మీ చెన్నకేశవపురం నందుగల లయన్స్ కంటి ఆసుపత్రి నందు 2025- 2026 సంవత్సరానికి ఎంపికైన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రస్తుత లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు లయన్ వెంకటస్వామి, క్లబ్ ఇంటలేషన్ ఆఫీసర్ గోపా నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల నరసింహులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఓపిక సహనం, ఎదుటివారి పట్ల ఆప్యాయత కలిగి ఉన్నప్పుడే ఆ సంస్థను ముందుకు తీసుకెళ్లగలరు అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ లోకి బండి బాబు, వెంకట పార్థసారథి, ఆర్జీ వెంకటేశ్ లను నూతన సభ్యులుగా ఆహ్వానించారు.

**నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం..**

ధర్మవరం లయన్స్ క్లబ్ నూతన కమిటీ చే క్లబ్ ఇంటలేషన్ ఆఫీసర్ గోపా నర్సింహులు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లయన్ ఆకులేటి రమేష్ బాబు, లయన్ ఉలవల నాగేంద్ర, కోశాధికారిగా లయన్ కొత్తపాలెం వెంకటేష్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జగదీశ్వర ప్రసాద్ పుట్లూరు నరసింహులు సురేష్ క్లబ్ సర్వీస్ చైర్మన్గా కొత్త శ్రీరాములు మెంబర్షిప్ చైర్మన్ గా ఉట్టి శివప్రసాద్ క్లబ్బు అడ్మినిస్ట్రేటర్ గా లయన్ గోసే రాధాకృష్ణ డైరెక్టర్లుగా వేణుగోపాల్ గూడూరు మోహన్ దాస్, పి వెంకటస్వామి, గోసే రాధాకృష్ణ మెడికల్ కుల్లాయప్ప గూడూరు రాజగోపాల్ బివి శ్రీనివాసులు, బండి వేణుగోపాల్, గంజికుంట శ్రీధర్ బాబు, రాజీవ్ నేత, ఎం కృష్ణ, చందా నాగరాజు, వేణుగోపాలచారులు బాధ్యతలు తీసుకున్నారు.

**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు పలువురు అభినందనలు ..**

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకులేటి రమేష్ బాబు ఉలవల నాగేంద్ర లను పలువు రు అభినందించారు. లైన్స్ క్లబ్ కమిటీ పుర ప్రజలు సన్నిహితులు భారీగా వచ్చి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. క్లబ్ లోని పెద్దల సహకారంతో తమ సమయాన్ని పూర్తిగా కేటాయించి సభ్యులందరినీ కలుపుకుంటూ వాటి పురోభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తామని హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు.

# ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ సరోజనగేనాయక్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేంద్ర కుమార్ హాజరై గ్రామీణ అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలో సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు సర్పంచ్ సరోజ నాగేనాయక్ వివరించారు. గత కొన్ని నెలలుగా వార్డులలో నెలకొన్న సమస్యలపై పనులు పూర్తి చేయాలని,పనులు చేపట్టాలని కోరిరు. దీంతో పంచాయతీలో సమస్యలు చాలా ఉన్నాయని, పంచాయితీ కార్మికులకే జీతాలు ఇవ్వడం లేదని, 3 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని,బిసొంత నిధుల పనుచేసి బిల్లులు వచ్చినపుడు తీసుకోవాలాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, మైనారిటీ నాయకులు ఉమారఖాన్ కక్కలరఘునాథ్ రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, ఋషభ, చాంద్ భాషాతో పాటు ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం ఎస్టి ఎస్సి విజిలెన్స్ మోంటింగ్ కమిటీ మెంబర్ కమిటీ నెంబర్ దేవరకొండ ఉమా శంకర్ ఆధ్వర్యంలో శ్రీ ఏకలవ్యుని మహారాజు జయంతి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దేవరకొండ ఉమా శంకర్ మాట్లాడుతూ ఎరుకల ప్రజల చరిత్రకు మూలపురుషుడై నటువంటి మూల నివాసి అస్త్ర శాస్త్ర విలువిద్యలతో పాటు అనేక వనమూలికలతో వైద్యం చేసిన శాస్త్రవేత్త వన్యప్రాణులను రక్షించే మహావీరుడు మన ఏకలవ్యుడు అన్నారు. ఆదివాసి నిషాద కుల మహారాజైన హిరణ్య ధన్యుడు సులేఖలకు జన్మించిన మహావీరుడు ఏకలవ్యుడు. ద్రోణాచార్యునికి గురుదర్శనగా తన బొటనవేలును ఇచ్చిన మహనీయుడు ఆదర్శంగా నిలిచిన ఏకలవ్యమహారాజు జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరపాలని అదే రోజున సెలవుదినంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏకలవ్య విగ్రహాలు మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరు రెండు సంవత్సరాల కిందట మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏకలవ్య జయంతిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జరపడం జరిగింది. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడి ఉన్న ఎరుకలను ఆర్థికంగా ఆదుకోవాలని సపరేటు ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తద్వారా హార్దిక ఎలుసుబాటు కలుగుతుందని వారు ఆ సమయంలో మాట ఇవ్వడం జరిగింది. తదుపరి మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఏకలవ్యుని జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరుపుతమని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని గోరంట్ల టౌన్ నందు కేక్ కట్ చేసి ఏకలవ్య జయంతి జరపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ, సత్య జిల్లా అధ్యక్షుడు సాకే వెంకట్ రాముడు, ఎక్స్ ఎన్ పి టి సి దేవరకొండ మునిస్వామి గోరంట్ల టౌన్ ప్రెసిడెంట్ సాకే నరసింహప్ప, శ్రీనివాసులు, నారాయణస్వామి, గంగాధర్,కిష్ట టీచర్ నాగరాజు, రమణప్ప, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కమ్మదేవతల జలధి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఆదివారం అక్కమ్మదేవతల జలదీ కార్యక్రమాన్ని పూజారులు మహేశ్, బయన్నలు ఘనంగా జరుపుకున్నారు. అక్కదేవతలను గుట్టకిందపల్లి సమీపంలోని వంకలోకి తీసుకెళ్లి జలదీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడ అక్కదేవతలకు పంచామృతాభిషేకం, పుణ్యాహవాచనం, శ్రీసూక్తపారాయణం చేపట్టారు. అనంతరం అమ్మవారిని పురవీదులగుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పెండింగ్లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచం ద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటుచేయాలని ఒక వేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. మెమో 57 ప్రకారం సెప్టెంబరు 2024కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణనాయక్, ధర్మవరం జోన్ నాయకులు ఆం జనేయులు, రామాంజినేయులు, సాయిగణేశ్, వెంకటకిశోర్, యూటీఎఫ్ రిటైర్డ్ పెన్షనర్స్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

**-మాజీ జడ్పీటీసీ మేకల రామాంజనేయులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యంగా పనిచేస్తున్నారని మాజీ జడ్పీటీసీ మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని ధర్మపురి, దర్శనమల, వెంకట తిమ్మాపురం, రావులచెరువు, ప్రజల గ్రామాలలో ఆయన టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్లో ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

**రామగిరి మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సత్యసాయి జిల్లా రామగిరి మండలం పేరూరు గ్రామంలో నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరించనున్నట్లు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రామగిరి మండలంలోని మాదిగలంతా కలసి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండోరా శ్రీరాములు మాజీ సర్పంచ్ గంగాధర వెల్డింగ్ గంగయ్య పేరూరు కొత్తపల్లి చంద్ర కొత్తపల్లి గుండప్ప పాల్గొన్నారు.

## ముఖర్జీ రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం

**-జయంతి వేడుకలలో బిజెపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 24 వ వార్డు జోగోనుకుంటలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు చంద్ర, బిజెపి మైనార్టీ నాయకులు నబి రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుద్దాల అంజి ఆధ్వర్యంలో ఘనంగా ముఖర్జీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖర్జీ ఒక చక్కని విద్యావేత్త , ఒక అద్భుతమైన పరిపాలకునిగా మరియు జాతీయ వాద నేతలలో ముఖ్యుడని, ఆయన భారత జనసంఘ్ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ, జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని, దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీ స్థాపించిన నేతగా ఘనత పొందాడని, ఉన్నత భావాలతో విలువైన రాజకీయం చేసిన మహెూన్నతుడని, ఏకతా కోసం పోరాడిన సూర్యుడి గా మనం స్మరించుకుంటామని, ఆయన జయంతి వేడుకలను పురస్కరించుకొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు ప్రజలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## భక్తరహళ్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న జడ్పిటిసి అనంతరాజు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన భక్తరహళ్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని అదేవిధంగా శ్రీ లక్ష్మి దేవాలయాలను తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం రొల్ల జడ్పిటిసి అనంతరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తొలుతగా ఆలయ అర్చకులు వారికి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం వారు అర్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజా రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న దేశవ్యాప సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఏఐటీయూసీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు.కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్,హమాలీ వర్కర్స్ యూనియన్ సహయ కార్యదర్శి అక్బర్,విశ్వనాథ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలి

### - ఉప్పరపల్లి గ్రామసభలో జిల్లా అధికారులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శివశంకర్, ఎంపీడీవో దివాకర్ ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ గ్రామీణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ సావిత్రమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శివశంకర్ పాల్గొన్నారు, ఎంపీడీవో దివాకర్ , డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిలో పొదుపు సంఘాలు, ఉపాధి హామీ పథకాలు ఏ విధంగా తోడ్పాటు అందించాయో ప్రజలకు వివరించారు. ఆ పథకాల సంక్షేమ ఫలాలు అందుకొని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను సంబంధిత శాఖ సిబ్బంది వివరించారు. పంచాయతీ ప్రజలకు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ బాలన్న, ఉపాధిహామీ, గ్రామీణ పొదుపు సంఘాలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




# టిబి వ్యాధిని తరిమి కొట్టండి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని మలకవేమల పీహెచ్సీ పరిధి లోని శ్రీకాశీరెడ్డి నాయన అవధూత ఆశ్రమం నందు టిబి ముక్త భారత్లో భాగంగా ఆదివారం జన భాగీ దరి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం నందు ఆశ్రమానికి విచ్చేసిన భక్తులకి, అక్కడి గ్రామ ప్రజలందరికీ క్షయ వ్యాధి పైన అందరికీ అవగాహన కల్పించారు. టిబి సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు వారాల గురించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం , గళ్ళ నందు రక్తం పడడం, రాత్రిపూట చెమటలు ఛాతీలో నొప్పి , శ్వాస ఆడక పోవడం, బరువు తగ్గడము, ఆకలి లేకపోవడం, అలసట రావడము,మెడలో వాపు ఇలాంటి లక్ష ణాలు ఉంటే అందరూ కచ్చితంగా గళ్ళ పరీక్ష చేయించుకొని ఒకవేళ నెగటివ్ అని వస్తే ఎక్రే తీయించుకుంటే ఒకవేళ జబ్బు అనేది నిర్ధారణ అయితే వారికి ఆరు నెలలు మందులు ఉచితంగా ఇవ్వబడును పరీక్షలు మరియు మందులు ఉచితంగా ఇస్తూ రోగి యొక్క పౌష్టిక ఆహా రం కొరకు నెల నెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలలకి 6000 బ్యాంకు ఖాతా నందు జమ చేస్తార న్నారు. కాబట్టి మన ఊరిలో వాళ్ళందరికీ ఎవరికైనా ఇలాంటి లక్షణాలు ఉంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గల్ల పరీక్షలు చేయించుకోవాలని ఒక ఊరిలో ఉన్న మనం ఒకరికి ఒకరు



తెలుపుకుంటే బాగుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వేణు గోపాల్ రెడ్డి మాట్లా డుతూ ప్రతి గ్రామంలో ఆశ, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి ఉంటారు వీరు మీకు అందుబా టులో ఉంటారని, మీకు దగ్గు ఉన్న జ్వరం ఉన్న వీరికి చెప్తే మీకు పరీక్షలు చేయిం చి అవసరమైన వారికి మందులు ఇస్తారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎస్ రవిశంకర్ , ఆరోగ్య కార్యకర్త కృష్ణ వేణి, ఆశాలు రంగమ్మ రాధ, శాంతమ్మ లతోపాటు గ్రామ సర్పంచ్ వెంకట రమణ, కోటీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అధికారం ముసుగులో అక్రమ వాహనాల అమ్మకాలు

### - తెర వెనుక ఉండి ముఠాకు సహాయ సహకారాలు అందించిన వైయస్సార్సీపీ నేతలు
### - ముఠాముఖ్య నాయకులు వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు
### - బుధవారం అన్ని ఆధారాలతో తాము వస్తామని పెద్దారెడ్డి వస్తాడా అంటూ సవాలు విసిరారు

**అనంతపురం మేజర్ న్యూస్** : సాక్షి ఛానల్ లో పెద్ద రెడ్డి మాట్లాడుతూ దొంగ టూ వీలర్ , ఫోర్ వీలర్ వాహనాలను ఉద్దేశించి అన్ని వాహనాలు జెసి ప్రభాకర్ రెడ్డి అనుచరులవేనని చెప్పడం దుర్మార్గమని తాడిపత్రి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ముసుగులో 2020 సంవత్సరంలో కనీసం ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమ వాహనాలను అమ్మకాలు చేశారని ధ్వజమెత్తారు. ఈ ముఠాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అందించడంతో వారు ఇస్తాను సారంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఈ ముఠాలో ముఖ్యమైన నాయకులందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులేనని స్పష్టం చేశారు. 2020 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పెద్దారెడ్డి ముఖ్య అనుచరులు ఆయన పెద్ద కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి ప్రమేయంతో ఈ లావాదేవీలు 2005 నుంచి 300 వాహనాలు కొనసాగా అన్నారు. అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పోలీసుల పూర్తి సహకారంతో పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డికి ప్రతి వాహనం కొనుగోలులో 40 శాతం చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేశారన్నారు. వీటికి మధ్య వ్యక్తులుగా జావీద్ ఖాద్రి అలియాస్ క్రికెట్ బుకీ జావీద్, టైక్వాండో బాబాలు ఉన్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే 2020 డిసెంబర్ 28వ తేదీన అప్పటి ఎస్పీ మరియు డిఎస్పి లకు తాడిపత్రి పట్టణంలో రిజిస్ట్రేషన్ లేని వాహనాలు తిరుగుతున్నాయని వివరించడం జరిగిందన్నారు. 2023 నవంబర్ 14వ తేదీన ఆర్టీవో ఇదే విషయమై మరో లేఖ రాసిన పెద్దారెడ్డి పెద్ద కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి వత్తిళ్ల కారణంగా అధికార యంత్రాంగం పట్టించుకోలేదన్నారు. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశమైన నేపథ్యంలో ఎందుకు నిందితులను జైలుకు పంపడం లేదని ప్రశ్నించారు. ఈ అంశం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ఒత్తిళ్లకు తల వంచుతున్నారా అంటూ ప్రశ్నించారు. వారిని జైలుకు పంపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపుతామని వారు స్పష్టం చేశారు. ఈ అంశంలో ప్రధాన నిందితులైన జావీద్ ఖాద్రి టైక్వాండో బాబాలను అడిషనల్ ఎస్పీ విచారించకపోతే త్వరలో తెలుగుదేశం పార్టీ నుంచి అడిషనల్ ఎస్పీ



కార్యాలయం ఎదుట నిరసనలు చేపడతామని హెచ్చరించారు. టైక్వాండో బాబా దగ్గర రెండు స్కూటీలు ఉన్నాయన్నారు ఒకటి వైట్ స్కూటీ మరొకటి బ్లూ స్కూటీ కలదు అన్నారు ఈ స్కూటీలు పోలీసులు ఎందుకు రికవరీ చేసి బాబాని విచారించడం లేదని ప్రశ్నించారు ఒకవేళ బాబాని విచారిస్తే పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి పేరు బయటకు వస్తుందని పెద్దారెడ్డి ముందుగా భయపడి దొంగలు జేసీ వర్గానికి చెందిన వారిని పెద్దారెడ్డిది నోరా లేక తాటి మట్ట అని ధ్వజమెత్తారు. 2020 జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి దగ్గరకు పెద్దారెడ్డి వచ్చిన నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కూడా ఇవే దొంగ వాహనాలు అని అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇప్పటికీ పెద్దరెడ్డి తన వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నాడు అన్నారు. మరి అవి దొంగ వాహనాలు కాదు అంటే నెంబర్ ప్లేట్లు వేసుకుని తిరిగి నీ నిజాయితీ నిరూపించుకో అని ప్రశ్నించారు. క్రైమ్ నెంబర్ 155/2025, 2025 జూలై 4వ తేదీ కేసులో అందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దారెడ్డి అనుచరులే కాగా ముఖ్యంగా ఏ టు గయాజ్ హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడని తెలిపారు. %ూ%4 జూటు రోషన్ ఏ సిక్స్ సయ్యద్ ముస్తఫా ఖాద్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జావిద్ ఖాద్రి కి సమీప బంధువు అని తెలిపారు. సాక్షి ఛానల్ వాళ్లకు కూడా స్పష్టంగా చెబుతున్నాం మేము అన్ని ఆధారాలతో బుధవారం నాడు వస్తామని పెద్దారెడ్డి వస్తాడో ఆయన కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి వస్తాడో రమ్మనండి అని సవాలు విసిరారు. పదేపదే ముస్లిం యువత గురించి మాట్లాడుతున్నావు నువ్వు నీ కొడుకు ఇదే యువకులను తిప్పుకొని వారి ద్వారా డబ్బు సంపాదించుకొని నేడు వారిని దోషులుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి ముస్లిం యువకుల గురించి మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు.

## మద్యం మత్తులో యువకుడు మృతి

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని అరవింద నగర్ లో సచివాలయం వద్ద , నిత్యం మద్యం తాగుతూ ఉండే చంద్రశేఖర్ మెట్ల మీద పడుకొని , నిద్ర పోయాడు. మద్యం మత్తులో మెట్ల నుంచి కిందకు జారిపడి చనిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.. స్థానికుల సమాచారం మేరకు రెండో పట్టణ సిఐ శ్రీకాంత్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు బాడిని పోస్టుమార్టం నిమిత్తం



అనంతపురం ఆస్పత్రికి తరలించారు కొన్ని రోజుల క్రితం తన భార్య పిల్లలతో విడిపోయినట్లు,, చంద్రశేఖర్ గత కొన్ని రోజులుగా మద్యం పుల్లగా తాగి అరవింద నగర్లో తిరుగుతున్నట్లు స్థానికుల సమాచారంతో పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు పోలీస్ లు.



## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

అమడగూరు, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపు మేరకు అమడగూరు లో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ మండల అధ్యక్షులు రామి శెట్టి, వేమ నారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం మైనది. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి లు, బూదిలి సుదర్శన్, మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం, ఆనాటి ఎమర్జెన్సీ, నరేంద్ర మోడీ, 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు విషయాల గురించి మాట్లాడడం జరిగింది. అమడగూరు, మహమ్మదాబాద్, కందుకూరు పల్లి, జెకెపల్లి, కొట్టువారిపల్లి, పూల కుంటపల్లి, గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఐ.రాము, దేశాయి జయచంద్ర రెడ్డి, సుబ్బిరెడ్డి, రామయ్య, గంగులప్ప , తిప్పన్న, హరి, వెంకట్ , వెంకటనారాయణ, వేణు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి: సర్పంచ్



అమరాపురం మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు స్థానిక వైయస్సార్ కూడలి నందు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ జులై 8న మండలంలోని వైయస్సార్ కుటుంబ సభ్యులు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వాడు మెంబర్లు, మాజీ డీలర్లు, ఇతర ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు అందరూ మంగళవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు హాజరై అభిమాన వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అదేవిధంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు ఆధ్వర్యంలో మనూరు, వైబిహళ్లి గ్రామాలలో ఆదివారం నాయకులు కూటమి ప్రభుత్వ సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వారు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్,: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు నాయకులు గౌడనహళ్లి పంచాయతీ జమానిపల్లి, తురకవాండ్లపల్లి గ్రామాలలో ఆదివారం కూటమి ప్రభుత్వం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు డోర్ టూ డోర్ వెరిఫికేషన్ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రజల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్లు మరి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మారుతీష్ రెడ్డి క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, యూనిట్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్ లు గ్రామ స్థాయి టీడీపీ సీనియర్ నాయకులు, డీలర్లు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవలలో అలసత్వాన్ని వీడండి

**వైద్యులను వైద్య సిబ్బందిని ఆదేశించిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం**

**ఆదివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన సూపరింటెండెంట్**

**అనంతపురం మేజర్ న్యూస్ :** వైద్య సేవలను అందించడంలో అలసత్వాన్ని పూర్తిగా విడనాడాలని వైద్యులను వైద్య సిబ్బందిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆదేశించారు. ఆదివారం రాత్రి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. తప్పనిసరిగా వైద్య సిబ్బంది వైద్యులు సమయపాలనను పాటించాలని ఆదేశించారు. ప్రస్తుతం పండుగ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు, అగ్ని ప్రమాదం వంటి అత్యవసరమైన ప్రమాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. విధులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ముందస్తుగా నిలవాలని ఆదేశించారు. సమయపాలనను పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు త్వరితగతిన వైద్య సేవలను అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం చేసే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయా విభాగాల వారీగా తప్పనిసరిగా ఒకరితో ఒకరు సమన్వయం చేసుకొని రోగులకు ఎదురయ్యే ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా అత్యవసర వైద్య విభాగంలో చికిత్సలు పొందుతున్న రోగుల వ్యక్తిగత పరిస్థితిపై ఆరా తీశారు. వారు ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు వారికి అందిస్తున్న వైద్య సేవలు ఎలాంటివి అనే అంశాలను ఆయన నిశితంగా పరిశీలించి వారికి సూచనలు చేశారు. అత్యవసర వైద్య సేవలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా వైద్యులు కృషి చేయాలన్నారు. అనంతపురం ప్రభుత్వ



సర్వజన ఆసుపత్రికి ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు సరిహద్దు జిల్లాలకు సంబంధించిన రోగుల తాకిడి అత్యధికంగా ఉండడంతో పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. మాస్ క్యాజువాలిటీ చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయా విభాగాలకు సంబంధించిన వైద్యులు అప్రమత్తంగా ఉండి వైద్యం అందించే దిశగా పెద్ద ఎత్తున కృషి చేయాలన్నారు. సెక్యూరిటీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది వారి విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రిని శుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ సిబ్బంది సంబంధిత సూపర్వైజర్లు నిత్యం పర్యవేక్షణ చేసి ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఎప్పటికప్పుడు ఐవిఆర్ఎస్ పద్ధతి ద్వారా నివేదికలను స్వీకరిస్తున్న నేపథ్యంలో విభాగాల వారీగా ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యులకు వైద్య సిబ్బందికి సెక్యూరిటీ సిబ్బందికి శానిటేషన్ సిబ్బందికి ఆయన ప్రత్యేక సూచనలు చేశారు.

# లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత సాహితీ ఉత్సవం

**- యువ కవులు సమాజ నిర్దేశకులుగా మారాలి.. సుధాకర్ - పలు జిల్లాల రాష్ట్ర కమిటీల నియామకం**

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు వడ్డే సుధాకర్ సారథ్యంలో ఆదివారం ఉపాధ్యక్షులు జి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని సెంట్రల్ లైబ్రరీ హాల్ నందు అనంత సాహితీ ఉత్సవం పేరుతో జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డే సుధాకర్ మాట్లాడుతూ లేపాక్షి ఫౌండేషన్ ప్రతి జిల్లాలోనూ వినూత్నమైన రీతిలో కార్యక్రమాలు చేస్తూ యువతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి లోని ప్రతిభకు మెరుగులు దిద్దే చర్యలు చేపడుతున్నామని, విద్యార్థి దశ నుంచే తెలుగు భాష పై సాహిత్యం పై పట్టు సాధించేలా విద్యాలయాల్లో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, తెలుగు భాష అభివృద్ధి లో లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుందని తెలియ జేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శాలువా మొమెం టోలతో ఘన సత్కారం చేశారు. అతిథుల చేతుల మీదుగా రాష్ట్ర జిల్లా కమిటీలకు ఎన్నికైనవారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ



కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు ఇతర జిల్లాల ప్రతి నిధులు శ్రీనివాసులు, చంద్ర శేఖర్, విజయ్ కుమార్, బాలాజీ, అంపయ్య, శశికళ, ఉదయ్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ చిర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్**

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం కొటిపి రోడ్డు నందు గల సిపిఐ కాలని లో ఆదివారం సిపిఐ రూరల్ శాఖ మహాసభలు చాంద్ భాషా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరై మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీలో సిపిఐ1 శాఖ కార్యదర్శిగా చాంద్ బాషా, 2వ శాఖ కార్యదర్శిగా శ్రీనివాసులు, 3వ శాఖ కార్యదర్శి గా ముంతాజ్, సహాయ కార్యదర్శులుగా కస్తూరి, మాబ్జాన్, లింగప్ప, నాగేంద్ర, కార్యవర్గ సభ్యులుగా నరసింహప్ప, హుస్సేన్ పీరా మహమ్మద్ వలి, వెంకట్రాముడు, అల్లా బకాష్ తదితరులను శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు సిపిఐ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాన్ని నిర్వహించాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అదే విధంగా ఈనెల 9 వ తేదీన దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతాంగం కలసి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె



జాతీయ కార్మిక సంఘాలు చేపడుతున్న ఈ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తు హిందూపురం పట్టణంలో ఇందిరా పార్క్ నుండి ర్యాలీ నిర్వహించబడనని తెలిపారు. ఈనెల 15వ తేదీ హిందూపురం పట్టణంలో సిపిఐ పట్టణ మహాసభలు నిర్వహించబ డనని సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు మారుతీ రెడ్డి, చలపతి, సమీవుల్లా, సమితి సభ్యులు నౌషాద్, సాబీర, సురేష్ పాల్గొన్నారు.



## గూగూడు కుల్లాయిస్వామి, ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మడకశిర మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా , నార్పల మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గూగుడు కుల్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కుల్లాయిస్వామి , ఆంజనేయస్వామి వార్ల జంట దేవాలయాలలో వెలసిన స్వామివారిని ఆదివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దర్శించుకున్నారు. తొలుతగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్ల శేష వస్త్రం, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన స్వామివారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు కుమారుడు సందేశ్ మోక్షజ్ఞ, తెదేపా నాయకులు, అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ స్టాపబుల్ చాయ్ షాపు ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మలుగూరుకు చెందిన టిడిపి కార్యకర్త విష్ణు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ రోడ్డులో అన్ స్టాపబుల్ చాయ్ షాప్ ను ప్రారంభించిన హిందూపురం టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ తోపాటు టిడిపి నాయకులు బేవవనల్లి వాల్మీకి ఆనంద్ కుమార్, మంగేష్ పెప్సీ ఇర్షాద్ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీల నుండి ప్రజలను కాపాడండి

### – అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడిగా సాకే హరి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : పేద ప్రజలను జలగల్ల పట్టిపీడిస్తున్న అధిక వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం ఆర్ బి అతిథి గృహంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు సమావేశమై అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాకే హరి ప్రధాన కార్యదర్శి సింగం సదశివ రెడ్డి మాట్లాడుతూ.. కూలీల నుంచి మొదలుకొని వ్యాపార,ఉద్యోగస్తులు అధిక వడ్డీ బారిన పడి నలిగిపోతున్నారని వాపోయారు. దిన,వారం,నెల అధిక వడ్డీలు అన్యాయంగా దౌర్జన్యంతో వసూలు చేయడమే కాక భౌతిక దాడులకు తెగబడుతున్న వారిని శిక్షించాలన్నారు.అధిక వడ్డీ వ్యాపారస్తులకు భయపడి ఆత్మహత్యలు చేసుకోవడమే కాక కుటుంబాలను వదిలి భయంతో ఊరు వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారంటే వీరి అరాచకాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఉద్యోగస్తులతో ఖాళీ చెక్కులు ప్రామిసరీ నోట్లు రాయించుకొని ఏటీఎం బ్యాంకు బుక్ లాగేసుకొని లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ బాధితులు ఎవరికైనా చెప్పుకుంటే అవమానమన్న భయంతో కృంగిపోతున్నారన్నారు.పదివేలకు లక్ష రూపాయలు కట్టామని బాధితులు కన్నీటిపర్యంతమై చెప్పుకుంటుంటే బాదేస్తోందన్నారు. పోలీసులు సివిల్ కేస్ కోర్టుకెళ్లమని చేతులెత్తేయడంతో అధిక వడ్డీ వ్యాపారస్తులు మరింత రెచ్చిపోతున్నారన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తులు చేతిలో ఇప్పటికే మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులను నాయకులు న్యాయస్థా నాలను ఆశ్రయించాలని గ్రామాలు వదిలిపోవడం ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి పనులు చేసుకోరాదని కోరారు. కాల్ మనీ ఆగడాలను అరికట్టడానికి అదే స్థాయిలో పోలీసులు రాజకీయ నాయకులు చొరచూపాలన్నారు. ఏది ఏమైనప్పటికీ బాధితుల పక్షాన సమగ్రమైనటువంటి విషయాలు తెలుసుకొని న్యాయపరంగా అండగా ఉండడానికి అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ పని చేస్తుందన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక వివరాలు

అధ్యక్షుడు సాకే హరి ఉపాధ్యక్షులు డాక్టర్ దాసగానిపల్లి కుల్లాయప్ప,సాకే ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి సింగం సదాశివారెడ్డి, కార్యదర్శి జేఎం భాష,సహాయ కార్యదర్శి సుగమంచి శ్రీనివాసులు,కోశాధికారి మర్రెడ్డి మనోహర్ రెడ్డి, సభ్యులు రఫిక్ హమ్మద్,బి రామరాజు,మహమ్మద్ రఫీక్,రాకెట్ల సూర్యనారాయణ,యేసు పాదం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్థానిక గణేష హరిహర దేవాలయంలో దివ్యాలం కరణలతో కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివార్లను పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఏకాదశి విశేషాలను పూజారి రఘునాథ శాస్త్రి ఇలా తెలిపారు ఏకాదశి అనగా 11 అని, మానవుల శరీరాలలో ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, ఒక మనసు కలసి 11 ఇంద్రియాలుగా పిలవడం జరుగుతోందని, ఈ 11 ఇంద్రియాలను మనసును కలిపి ఒకటిగా చేసి తమ ఆధీనంలో ఉంచుకొని భగవంతునికి నివేదించిన సత్ఫలితాలు సాధించవచ్చ న్నారు. వానాకాలం ఆరంభం సమయంలో వచ్చే ఏకాదశిని హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు మేరకు తొలి ఏకాదశి గా పిలవడం జరుగుతోందన్నారు. గ్రామాల పాడిపంటలు శాంతి సామారస్యాల తో మెలగాలని పెద్ద ఎత్తు న గ్రామీణులు, తొలి ఏకాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఏకాదశి సందర్భంగా స్థానిక గణేశ హరిహర దేవాలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వాము లకు ప్రత్యేక దివ్యాలంకరణలు చేశారు. తెల్లవారుజాము నుండి పంచామృతాలు తోటి, పంచ సూక్తాలతో



అభిషేకాలు, మహా నీరాజనం, వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పదవీ విరమణ, పదోన్నతి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎంజీఎం ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పదోన్న తి సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొట్నూరులో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవలే పదవి విరమణ పొందిన బి రామకృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పులమతి నందు వ్యాయామ ఉపాధ్యా యునిగా పనిచేస్తూ పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా నియమి తులైన కే రామాంజనేయులుకు ఘన నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బి శివకుమార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరువురు ఎంతోమంది గొప్ప క్రీడాకారులను తయారు చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం



అధ్యక్షులు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మొరార్జీ యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేష్ కుమార్, లోకనాథ్, సురేష్ బాబు, నాగమణి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, కుమార్ ప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీసిపిఎస్ఈఏ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న ఆపస్ చేరిక

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీసిపిఎస్ఈఏ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రామన్న విడపనకల్లు మండలం నందు కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తూ సిపిఎస్ సంఘంలో అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని పనిచేయడం జరిగినది. ఆదివారం ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ సమక్షంలో ఆపస్ సంఘం ప్రాథమిక సభ్యత్వం తీసుకొని సంఘము బలోపేతానికి కృషి చేస్తానని రామన్న తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రామన్న రాక చాలా సంతోషం వారిని ఆపస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకటించడం జరిగినది. రామన్న యొక్క సేవలు ప్రస్తుతం సంఘానికి చాలా అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారుల వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి



రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి,శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు అమరా చంద్రబాబు ప్రధాన కార్యదర్శి సురేష్, సీనియర్ నాయకులు భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.